నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 20, జులై 2024




# యస్.బి.ఐ.టి.లో ఘనంగా డిప్లొమా ఓరియంటేషన్ ప్రోగ్రామ్




4లో



# నిండుకుండలా మధ్య తరహా జలాశయం

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు
- పలు లోతట్టు ప్రాంతాలు జలమయం.
- జలకళను సంతరించుకున్న చెరువులు కుంటలు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో గత వారం రోజుల నుండి వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. శుక్రవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జల కళను సంతరించుకున్నాయి. వాగులు పొంగి పొర్లుతున్నాయి. లంక సాగర్ మధ్య తరహా జలాశయం నిండుకుండని తలపిస్తుంది. ఎగువ ప్రాంతాల నీరు భారీగా ప్రాజెక్టులోకి చేరడంతో 16 అడుగుల నీటి సామర్థ్యం గల ప్రాజెక్టు శుక్రవారం సాయంత్రానికి 15. 6 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. విస్తారంగా వర్షాలు పడటంతో మరి కొన్ని గంటల్లో పూర్తి సామర్థ్యంతో అలుగు పారే అవకాశం ఉందని ఐబి శాఖ అంచనా వేస్తుంది.

2వ పేజీలో...

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తం

- వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి
- అత్యవసర సమయాల్లో అందుబాటులో పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబరు 8712659111
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్..



**ఖమ్మం, సూర్య బ్యూరో :** ఖమ్మం జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జలాశయాలు, చెరువులు,వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అత్యవసర సమయాల్లో సహకారం అందించేందుకు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబరు 8712659111 అందుబాటులో వుంటుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానిక పోలీసులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎలాంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు,సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉండటంతో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఎటువంటి షరతు లేకుండా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది
- బిజెపి తమిళనాడు సహ ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం ధర్మారావు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ హెూటల్లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు తమిళనాడు రాష్ట్ర సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ హనుమకొండ మాజీ శాసనసభ్యులు మారుతినేని ధర్మారావు పాల్గొన్నారు.

2వ పేజీలో...

## మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'అక్షరాల తోవ' కథా, కవితా కార్యశాల

4వ పేజీలో...

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


వైరా ఏసీపీ రహెమాన్



మధిర టౌన్ ఎస్ఐ సంధ్య



కామేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్


బిసబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగులు మీరా

2లో...

# నిండుకుండలా మధ్య తరహా జలాశయం



**మొదటి పేజీ తరువాయి**

వియ్యం బంజర గ్రామంలోని ప్రధాన రహదారులపై వరద నీరు పోటెత్తడంతో వాహనదారులకు రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. వియ్యం బంజర్ బస్టాండ్ లో వరద నీరు ప్రవేశించడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయి అన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ స్తంభాలు, విద్యుత్ పరికరాలతో తగు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వం

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

## రైతు సంబరాల్లో పలు చోట్ల హాజరు





**ఖమ్మం,(సూర్య బ్యూరో) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల కళ్ళల్లో ఆనందం నింపాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. రైతు సంబరాల్లో భాగంగా గురువారం ఆయన ఖమ్మం మార్కెట్ లో దిగుమతి శాఖ అద్యక్షులు దిరిశాల చినవెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో, రఘునాథ పాలెం మండలం శివాయిగూడెం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బాలాజి నాయక్ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేడు అన్నదాతల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమకావడం తెలంగాణ రైతన్న చరిత్ర లో సువర్ణక్షరాలతో లిఖించాల్సిన రోజని రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన రేవంత్ రెడ్డి  ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షం గా ఉంచి అభివృద్ధి పథంలో నడపాలని రైతులందరు ఆశీర్వదించారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,మాపై నమ్మకం తో అధికార పీఠాన్ని ఇచ్చిన యావత్ తెలంగాణ రాష్ట్ర రైతన్న ఋణం తీర్చుకునే శుభతరుణం ఈ రోజని ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో శివాయిగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వీరితో పాటు మాజి ఏ .ఎం. సి ఛైర్మెన్ మానుకొండ రాధకిషోర్,కార్పొరేటర్ మలీదు జగన్, కొప్పెర ఉపేందర్, గుత్తా వేంకటేశ్వరరావు, సాదే శంకర్, తల్లాడ రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి**

**బిసబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగులు మీరా**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని చింతకాని మండల పోలీస్ అధికారి ఎస్.కె నాగూల్ మీరా అన్నారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి  పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటుందని .ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్ల యితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు  సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలన్నారు.

# ఎటువంటి షరతు లేకుండా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలి



**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు రాష్ట్ర సహ ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ పార్టీ నేడు మాట మార్చి రేషన్ కార్డు ఉన్న వారికే రుణమాఫీ అంటూ పలు రకాల ఆంక్షలు విధించి రైతాంగాన్ని మోసం చేస్తుందని, గత పది సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు కూడా ఈ రాష్ట్రంలో కొత్తది మంజూరు కాలేదని మరి ఇప్పుడు రేషన్ కార్డు ఆధారంగా ఏ విధంగా రుణాలను మాఫీ చేస్తారని ప్రశ్నించారు, మహిళలకు 2000 రూపాయలు ప్రతినెల అందచేస్తామని హామీ ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, అదేవిధంగా గిరిజనులను కూడా ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. రైతులను రైతు బంధు బదులు రైతు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చి ఎకరానికి 15000 రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ నేటి వరకు అమలు చేయలేదని, రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 చెల్లిస్తామని హామీ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ రైతు కూలీలకు కూడా చెల్లించలేదని అన్నారు. మాజీ శాసనసభ్యులు క్రమశిక్షణ కమిటీ చైర్మన్  మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోటీ చేసి విజయం సాధించాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రచించాలని అన్నారు కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఎంపీలు గెలుచుకొని ప్రజాదరణ పొందిన పార్టీగా నిలబడిందని అన్నారు, కార్యకర్తలు నాయకులు పూర్తి ఆత్మవిశ్వాసంతో పని చేయాలని వారిని కాపాడుకునే బాధ్యత పార్టీ తీసుకుంటుందని అన్నారు.కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చినటువంటి రుణమాఫీని ఎటువంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విశేష సంపర్క్ సదస్సు  ఆవనికాంత్ పాండేజీ, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, తాండ్ర వినోద్ రావు , దేవకి వాసుదేవరావు, సన్నె ఉదయ ప్రతాప్ , ఇవి రమేష్ , శ్యామ్ రాథోడ్ , నున్న రవికుమార్ ,దొడ్డ అరుణ , అత్తి విజయ రెడ్డి , పమ్మి అనిత , పెరుమాలపల్లి విజయ రాజు , చావా కిరణ్  మంద సరస్వతి , తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో  ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : వైరా ఏసీపీ రహెమాన్



**సూర్య, బ్యూరో/వైరా :** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వర్గాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలు  కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు అప్రమత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా డివిజన్ పరిధిలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే  లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,అలాగే లోలెవల్ క్యాజువేల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే ప్రజలు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించినట్లు తెలిపారు.  అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షాల వల్ల ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.  చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని ప్రయాణికులకు సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలమయమయ్యే ప్రాంతాలలో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం  చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా శిథిలమైన ఇళ్లు, బావుల వద్దకు వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల వద్ద, కరెంటు ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. అత్యవసర సమయాల్లో స్థానిక పోలీస్ అధికారులకు కాని డయల్ 100కు ఫోన్చేయాలన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటాం**

**పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలి**

**మధిర  టౌన్ ఎస్ఐ సంధ్య**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం మధిర టౌన్ ఎస్ఐ సంధ్య  ఒక ప్రకటనలో కోరారు. ప్రధాన%శీ%గా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని  సూచించారు. అత్యవసరమైతే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందాలన్నారు.ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నందున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాద బారిన పడొద్దు అన్నారు.  వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి  పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటామని,ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలి. ఆమె కోరారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి : కామేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి..సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దు..పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాము..వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి  పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటాం..ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలని ఆయన కోరారు

# భవిష్యత్తును మార్చే ఆయుధం... విద్య

### మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్



భవిష్యత్తు తరాలను మార్చే ఆయుధం విద్య మాత్రమేనని విద్యార్థినీ విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి భవిష్యత్తు తరాలను మార్చాలని ఎంఈఓ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాయపట్నం ఎం పి యు పి ఎస్ పాఠశాలలో ఇంచార్జ్ హెచ్ ఎం అజయ్ కుమార్ అధ్యక్షతన కీర్తిశేషులు గంట సరోజినీ,సత్యం ల జ్ఞాపకార్థం వారి కుమార్తె గంటా రజిని ,అల్లుడు రామానంద్ లు రూ.50 వేలు విలువచేసే నోటు పుస్తకాలు, పెన్నులు పెన్సిల్లు 100 మంది విద్యార్థులకు బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంఈఓ వై ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల, మానవ జీవితాలను, వారి భవిష్యత్తును మార్చే ఆయుధం విద్య మాత్రమే అని ఆ విద్యను విద్యార్థులందరూ నేర్చుకుని మంచి పౌరులుగా జీవించాలన్నారు. గత పది సంవత్సరాల నుండి గంట రజిని అల్లుడు రామానంద్ లు వారి పెద్దల పేరున విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 12 నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు ఇవ్వడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్లు అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# మండలంలోని భాగ్యనగర్‌తండాలో జ్వరంతో ఆర్మీ జవాన్ మృతి ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 19)జ్వరంతో ఆర్మీ జవాన్ మృతి చెందిన ఘటన సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్‌తండాలో గురువారం చోటుచేసుకుంది. తేజావత్ బాలజీ(39) ఆర్మీలో జవాన్‌గా అరుణాచల్ ప్రదేశ్ లోని ఇండో టిబెట్ బోర్డర్ 9వ బెటాలియన్ జనరల్ డ్యూటీ విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 10వ తేదిన సెలువుపై భాగ్యనగర్‌తండా వచ్చిన జవాన్ బాలాజీ అనారోగ్యం పాల్కె ప్లేట్ లేట్



కౌంట్ తగ్గింది. దీంతో అతను ఇల్లందు, ఖమ్మం అసుపత్రులలో చికిత్స తీసుకున్న నయం కాక పోవటంతో హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు వైద్య శాలలో చికిత్స తీసుకుంటు పరిస్థితి విషమించి మృతి చెందాడు.మృతదేహాన్ని స్వగ్రామం భాగ్యనగర్‌తండా కు తీసుకవచ్చారు. మృతునికి భార్య రాజేశ్వరి, కుమారుడు రోహిత్‌సింగ్, కుమార్తె చాందిని ఉన్నారు. భార్య రాజేశ్వరి ఇచ్చిన పిర్యాదు మేరకు కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. సొసైటీ డైరెక్టర్ ఐలయ్య..

### వైరా ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన సొసైటీ డైరెక్టర్స్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 19)మండల కేంద్రంలోని విశాల సహకార సంఘ పరపతి డైరెక్టర్స్ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ గురువారం తెలంగాణ రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు రుణమాఫీ జరగడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. కారేపల్లి సహకార సొసైటీలో రుణమాఫీకి 3790 మంది రైతులకు చెందిన 19.27 కోట్ల జాబితా ప్రభుత్వానికి పంపించడం జరిగిందని ఇందులో లక్ష రూపాయల లోపు అప్పు ఉన్న రైతులు 3,153 మంది కి10.34 కోట్లు రుణమాఫీ ఉండగా లక్షలు రైతులు 668 మంది గాను రైతులకు పంట రుణం మాఫీ 2.06 కోట్లు తీరగా మిగిలిన రైతులు 2,485 మంది రైతులకు గాను 8.28 కోట్లు మాఫీ కావలసి ఉండగా మాఫీ కాకపోవడానికి కారణాలు ఒకటికంటే ఎక్కువ బ్యాంకులో రుణాలు కలిగి ఉండడం, భూమి పాస్బుక్కు లేకపోవడం, రేషన్ కార్డు లేకపోవడంతో కుటుంబ గుర్తింపు జరగకపోవడం వల్ల మిగిలిన వారికి కూడా ప్రభుత్వం తీసుకొని నిర్ణయాన్ని బట్టి త్వరలో రుణమాఫీ వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో నుండి వైరా ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైరా కాంగ్రెస్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణాలను తొలి విడుదల లక్ష రుణమాఫీ 11,50,193 మంది రైతుల ఖాతాలో 6,09.93 కోట్లు జమ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రుణమాఫీ జరగడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లో భాగంగా రైతు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉందని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు.సరైన పత్రాలు సమర్పించకపోవడంతో పరిశీలించి రుణమాఫీ జరగకపోయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు మిగిలిన రైతులకు కూడా రుణమాఫీ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సొసైటీ డైరెక్టర్ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ హీరా లాల్, పాష,జూలూరుపాడు మండల అధ్యక్షుడు మంగీలాల్ పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామపంచాయతీ వర్కర్స్ బిక్షాట..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 19)మండలంలోని 41 గ్రామపంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్స్ గా విధులు నిర్వహిస్తున్న కార్మికులు సుమారు పది నెలల నుండి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడుతూ సింగరేణి మండల కేంద్రంలోని వ్యాపార షాపుల వద్ద బిక్షలాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు నరేంద్ర బిక్షలాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు వేతనాలు అందక కుటుంబ పోషణ గడవక షాపుల వద్ద బిక్షలాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బడ్జెట్ను కార్మికులకు కేటాయించి వేతనాలు తక్షణమే అందించాలని కోరారు.

# "పదవ"తరగతి మెరిట్ విద్యార్థులకు"కొండ బోలు సురేష్" ఆర్థిక సహాయం అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్ :** వైరా మండలం "సోమవరం" కు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండ బోలు సురేష్ తన దాతృత్వం తో వైరా మండల విద్యకు అండ గానిలుస్తున్నారని,అమెరికా లో వుంటూ ఇక్కడి నుండి అమెరికా వెళ్ళే వారికి తన ఇంట్లో ఆతిధ్యం ఇస్తారని బీద విద్యార్థులకు లక్ష లాది రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ వైరా ప్రాంతబీద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ పేర్కొన్నారు.వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో వైరా మండల విధ్యాశాకాది కారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత న జరిగిన వైరా మండలం లోని ప్రభుత్వ పాఠశాల ల నుండి గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు ప్రోత్సాహకం గా ఒక్కొక్కరికి పది వేల రూపాయలు అందజేయడాని కి ఏర్పాటు చేసిన ప్రతిభా ప్రోత్సాహక సభ లో ముఖ్య అతిథి గాపాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ లాక్షా ముప్పై వేల రూపాయలు శుక్రవారం విద్యార్థుల కు అందజేయడం ,గతం లో ట్రిపుల్ ఐటీ లో చదువుతున్న సిరిపురం విద్యార్థికి,గొల్ల పూడి కి చెందిన ఇద్దరు విద్యార్థులకు ప్రతి సంవత్సరం పదిహేను వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తూవునారు,గతం లో వైరా మండలం లో 13 పాఠశాల ల కు ఎల్సిడి టీవీ లు అందజేయడం వారి దాతృత్వానికి నిదర్శనం అని కొనియాడారు,ఈ సంవత్సరం మండలం నుండి"ఒక"బీదవిద్యార్థికి ఇంటర్,ఇంజనీరింగ్ చదువు కయ్యే ఖర్చు ను భరిస్తామని కొండ బోలుసురేష్.అక్కలలిత. ప్రకటించారని,బీద విద్యార్థినులు లిస్ట్ అందజేస్తే వారి నుండి వొక రిని ఎంపిక చేసి సహకారం అందజేస్తారని కొండ బోలు లలిత కి కూడా కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు నంబూరి కనకదుర్గ,వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి,మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ రెడ్డి,లు పాల్గొన్నారు,కార్యక్రమం ను జీవి సూర్యప్రకాష్ రావు,దొడ్డ వర ప్రసాద్ లునిర్వహించారు, కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు వెలిసెట్టినరసింహారావు, ఉపేందర్, ఆమడాల.సుధాకర్. లు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు ఎమ్మెల్యేనిసత్కరించారు.



# పెద్ద చెరువు అలుగు పరిశీలించిన మండల అధికారులు



**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్ జులై 19:** మండల పరిధిలో గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో కనకగిరి కొండల్లో కురుస్తున్న వర్షాలకు వరద భారీగా కల్లూరు పెద్ద చెరువులో చేరడంతో ,చెరువు అలుగు పారడంతో విషయం తెలుసుకుని అప్రమత్తమైన ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దార్ సాంబశివుడు ,ఎస్ఐ షాకీర్, ఇరిగేషన్ ఏఈ రత్నాకర్ కల్లూరు పెద్ద చెరువు అలుగు పరిశీలించారు. కల్లూరు పెద్ద చెరువు అలుగు, లక్ష్మీపురం లోతట్టు రోడ్డు, తాళ్లూరు వెంకటాపురం, పాయపూర్ రోడ్ లలో వరద నీరు ఎక్కువగా ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రిపూట ప్రయాణించేటప్పుడు వరద గమనించి ప్రయాణించాలని,అత్యవసరం అయితే 100 డయల్ చేసి సమాచారం అందించాలని మండల ప్రజలకు తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా డిప్లొమా ఓరియంటేషన్ ప్రోగ్రామ్




**ఖమ్మం, సూర్య బ్యూరో :** విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణను అలవరుచుకోవాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక కళాశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కృష్ణ ప్రసంగిస్తూ విద్య ద్వారా విలువ పేరుగుతుందని, క్రమశిక్షణ ద్వారా గౌరవం పెరుగుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. నూతనంగా తమ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆహ్వానం పలికి వారికి అభినందనలు తెలియచేశారు. అటాన్ మస్ మరియు న్యాక్ 'ఎ ప్లస్' గ్రేడ్ ఉన్న కళాశాలను ఎంచుకున్న విద్యార్థులకు తగిన రీతిలో ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్స్ అందించటం తమ భాధ్యతగా భావిస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. ర్యాగింగ్ ఫ్రీ కళాశాలగా జిల్లాలోనే అగ్రగామిగా ఉన్న తమ కళాశాల సదుపాయాలలో, ప్రమాణాలలో, ప్లేస్మెంట్లో డిప్లొమా విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణను అవలంబిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ తెలిపారు. మూడు సంవత్సరాల డిప్లొమా అనంతరం మరే ఇతర డిగ్రీకు లేనన్ని ఉపాధి అవకాశాలు ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా|| కె, అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యన్. శ్రీనివాసరావు, డిప్లొమా ఇన్ ఛార్జ్ జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారించాలి



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** తాగునీటి ఇబ్బందులు దృష్ట్యా ఇరిగేషన్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ ...ఎన్.ఎస్. పి సీఈ తో శుక్రవారం మాట్లాడిన మంత్రి తుమ్మల సత్వరమే నాగార్జున సాగర్ జలాలు విడుదల చేయాలని కోరగా శు క్రవారం ఎడమ కాలువకు నీళ్ళు విడుదల చేసారు. పాలేరు రిజర్వాయర్ కు నేటి కల్లా సాగర్ జలాలు చేరతాయి. పాలేరు పరిధిలోని ఇరిగేషన్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు తగిన పర్యవేక్షణ చేస్తూ తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.

# మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'అక్షరాల తోవ' కథా, కవితా కార్యశాల




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** 'అక్షరాల తోవ 'సాహితీ సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఖమ్మంలోని మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రచనలు చేయడం ఎలా అనే అంశంపై కథా, కవిత కార్యశాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాలతోవ నిర్వాహకులు నామ పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్ పాల్గొని కథా రచనలో వస్తువు సేకరణ, కథనం, మలుపు ,ముగింపు ఎలా ఉండాలి, ఎలా రాయాలి అనే అంశాలైపె విద్యార్థులకు కథల ద్వారా అవగాహన కల్పించారు. వారి ద్వారా చిన్న చిన్న కథలు చెప్పించగలిగారు. తొలుత బాలసాహితీ వేత్త, పాఠశాల ఉపాధ్యాయుడు సయ్యద్ షఫీ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి మాట్లాడారు. అక్షలతోవ వారు తమపాఠశాలలో కార్యశాల నిర్వహించడం సంతోషదాయకమన్నారు. తెలుగు భాష మీద మమకారం పెంచుతూ సాహిత్యం పట్ల అభిమానం పెంచాలనుకోవటం దానిపై ఈ సంస్థ చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. అధ్యయనం, పరిశీలన పెంచుకుని రానున్న రోజుల్లో విద్యార్థులు గొప్ప సాహితీవేత్తలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాల బాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# తహాశీల్దార్ కార్యాలయంలో త్రుటిలో తప్పిన ప్రమాదం...!

### స్లాబ్ పెచ్చులూడి పడిన వైనం

### డేటా ఎంట్రీ ఆపరేటర్, రైతులు తప్పించుకున్న ఘటన



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక తహాశీల్దార్ కార్యాలయం లో త్రుటిలో ప్రమాదం తప్పింది. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి తహాశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రైతులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ లో నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. తహాశీల్దార్ చాంబర్ లో ఉన్న ధరణి డేటా ఎంట్రీ ఆపరేటర్ కౌశిక్ రైతుల పోటోలను దింపే పని లో ఉన్నారు. ఒక్కసారిగా స్లాబ్ పెచ్చులూడి పడటంతో అక్కడ ఉన్న రైతులు, సిబ్బంది ఉలిక్కిపడ్డారు. రెప్పపాటు లో డేటా ఎంట్రీ ఆపరేటర్ కౌశిక్ తప్పించుకున్నారు. ప్రమాదం జరగటంతో ఎం జరుగుతుందోనని రైతులు భయంతో పరుగులు తీశారు. తహాశీల్దార్ గౌరి శంకర్,సిబ్బంది అప్రమతమయ్యారు. ప్రమాదంలో ఎవరికి ఏమీ జరగకపోవటంతో అంతా ఊపిరిపీలు కున్నారు. భవనం శిదిలావస్థలో ఉండడంతో భయం గుప్పెట్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రమాదం నుంచి తప్పించుకున్న నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ కనకబండి కనకరాజు మాట్లాడుతూ... రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ఫోటో దిగి నిలుచున్న క్షణంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. అధికారులు స్పందించి తహసిల్దార్ కార్యాలయంకు నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.

# శ్రీ రాజ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

### బాబావారి సింహ ద్వార ప్రారంభోత్సవం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** 21వ తేదీ ఆదివారం గురు పౌర్ణమిని పురస్కరించుకొని వియ్యం బంజర్ శ్రీ రాజ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు శ్రీ రాజ సాయి మందిరం కమిటీ చైర్మన్ జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆదివారం ఉదయం గం 5.15 కాగడ హారతి, గం 6:00 సుప్రభాత సేవా, గం 7:30 పంచాంమృతాభిషేకం, 108 కళాశాలతో అభిషేకం,గం10:30 శ్రీ సాయి చాలీసా పారాయణం, గం12:00 గం మధ్యాహన్న హారతి తో సద్గురు సాయినాధుడు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు. అనంతరం మహా అన్న దాన కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. రూ.1 లక్షలు విలువ గల సాయిబాబా సింహద్వారం కుంచపర్తికి చెందిన కుక్క పల్లి రామకృష్ణ శ్రీ లక్ష్మీ దంపతుల కుమార్తె దివ్య, అల్లుడు శివకృష్ణలు సాయినాధునికి సమర్పించి ప్రారంభించనున్నారు. కావున యావన్మంది భక్తులు శ్రీ రాజ సాయి మందిరంలో జరిగే గురు పౌర్ణమి వేడుకలను తిలకించి సాయినాధుని సేవలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కాగలరని మందిర కమిటీ చైర్మన్ చెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# బదిలీపై వెళుతున్న ఏపీపీ నాగలక్ష్మికి ఘనంగా వీడ్కోలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** స్థానిక ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో గత తొమ్మిది సంవత్సరాలుగా ఏపీపీగా విధులు నిర్వహిస్తూ బదిలీపై కొత్తగూడెం కోర్టుకు వెళుతున్న ఏపీపీ జి. నాగలక్ష్మిని శుక్రవారం బార్ అసోసియేషన్ ఘనంగా వీడ్కోలు పలికింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర కోర్టు ప్రధాన న్యాయమూర్తి టి.కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంతమంది న్యాయవాదుల మనసులను చురగొనడం చాలా అదృష్టమని వ్యాఖ్యానించారు .కొత్తగా వచ్చే ఉద్యోగస్తులు ఇలాంటి ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని ఉద్బోదించారు. ఈ సందర్భంగా బారసోసియేషన్ ఏపీపీ నాగలక్ష్మి ని ఘనంగా సన్మానించింది. సన్మాన గ్రహీత ఏపీపీ నాగలక్ష్మి మాట్లాడుతూ న్యాయవాదులు ,న్యాయమూర్తులు సహకరించటం వల్లనే తను ఈ బాధ్యతల్ని దిగ్విజయంగా పూర్తి చేయగలిగానని,అందుకు బార్ అసోసియేషన్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమ%శీ%లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావు ,ఏపీపీ జున్ను భద్రయ్య, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు ,సుంకు మోహన్దాస్ ,నంబూరు జనార్దన్ రావు ,చింతల గోపాల్ ,దేవరపల్లి సుబ్రహ్మణ్యం ,కట్టా పూర్ణచంద్రరావు ,కావూరి రమేష్ ,చావలి రామరాజు,పల్లపోతుల కృష్ణారావు, భైరవ భట్ల శ్రీనివాసరావు, మరియు బార్ అసోసియేషన్ న్యాయవాదులు,కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో "బొర్రా పుట్టినరోజు" వేడుకలు





**వైరా.సూర్యమేజర్ న్యూస్:** టి. జీ.రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మెన్ బొర్రా రాజశేఖర్ జన్మదిన వేడుకలు శుక్రవారము వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా కేక్ కట్ చేపించి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా మున్సిపాలిటీ ఛైర్మెన్ సూతకాని జైపాల్,వైరా నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పార్టీ సీనియర్ నాయకులు పాలేటీ నరసింహరావు, పొదిల హరినాథ్, కన్నెగంటి నగేష్, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, ధార్నా రాజశేఖర్,కన్నెగంటి హుస్సేన్, డాక్టర్ దారెల్లి కోటయ్య, పణితి సైదులు, మిట్టపల్లి నాగి, పువ్వాళ్ళ రాము, కర్నాటి హనుమంతరావు, మేరుగు వెంకటి, నారపొగు రవి, బండారు నాగరాజు, షెక్ మీరా, కొల్లు రమేష్, బండారు తిరుపతిరావు, కంభంపాటి సత్యనారాయణ, కట్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 20, జులై 2024

# విద్యా, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి

**- కార్పొరేట్ సంస్థలకు ధీటుగా సర్కారు సంస్థలను తీర్చిదిద్దుదాం**
**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**- సైన్స్ లాబ్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**





కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) - విద్య, వైద్య శాలల అభివృద్ధి, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పునరుద్గష్టించారు. మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డులోని నేతాజీ ఉన్నత పాఠశాలలో రూ.13.50లక్షల వ్యయంతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడారు. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థలు సౌకర్యాలలేమితో కొట్టు మిట్టాడుతున్నాయని, సౌకర్యాల కొరత, పురాతన భవనాలతో విద్యా సిబ్బంది, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, డ్రాపవుట్ల సంఖ్య ప్రతిఏడాది పెరుగుతుండటం వాల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు మూసివేసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ పరిస్థితిలో విద్యాలయాలను కార్పొరేటుకు ధీటుగా తీర్చిదిద్ది ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో సంబంధిత ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుంచి నిధులు సమకూర్చేందుకు, అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాలలను సైతం అదే స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణపనులు సకాలంలో పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యాసంస్థలను ఆదరించాలని కోరారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంఈవో జుంకిలాల్, కమిషనర్ శేషాంజన్ స్వామి, నోడల్ అధికారి ప్రభుదయాల్, అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్ పర్సన్ స్వప్న, హెచ్ఎం ద్రౌపతి, సిఐ రమేష్ కుమార్, మున్సిపల్ డిఈ రవికుమార్, ఏఈ రాము, ఎడ్యుకేషన్ ఏఈ రాంకుమార్, విద్యుత్ శాఖా ఏఈ నరేష్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప పద్మ, ధర్మరాజు, బోయిన విజయకుమార్, నాయకులు సలిగంటి శ్రీనివాస్ మునిగడప వెంకటేశ్వర్లు, నగేష్, పాటి మోహన్, జనార్దన్, నరేందర్, చందర్, గుత్తుల శ్రీనివాస్, రంగమ్మ, జలీల్, జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**- వైద్యాధికారి ప్రియాంక**





అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్న్యూస్)- ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే ఆరోగ్యంగా ఉంటామని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కే ప్రియాంక సూచించారు. మండల పరిధిలోని పెంట్లం పంచాయితీ గ్రామంలో శుక్రవారం ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పరీక్షలు చేసి జ్వర పీడితులనుండి రక్త నమోనాలు సేకరించి ఔషధాలను పంపిణీ చేశారు.గ్రామంలో జరుగుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని వైద్యాధికారి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య ఇంటి పరిసరాల్లో మురికి నీరు నిలవ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ముఖ్యమని తెలియజేశారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, దోమలు, నీటి ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఐ వెంకటేశ్వరరావు, పి కృష్ణయ్య, కోటేశ్వరావు, ఆశాలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామాలపాడు కల్వర్టును పరిశీలించిన పోలీసు అధికారులు

**-ప్రజలు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి**
**- మండల, రెవెన్యూ, అధికారుల, పోలీసుల విజ్ఞప్తి.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎమ్మార్వో కోట రవికుమార్, ఎంపీడీవో ధనరాజ్ లు శుక్రవారం నామాలపాడు కల్వర్టు మీద వర్షాల, వరద, ప్రవాహ ప్రభావం ఎలా ఉంటుందనేది క్షేత్రస్థాయిలో వారు పరిశీలించారు. వర్షాలు బాగా కురుస్తున్నందువల్ల ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్లే మార్గంలో నామలపాడు నుండి బయ్యారం మధ్యలో బయ్యారం చెరువు ద్వారా అలుగు పడితే కల్వర్టు మీద వరద ప్రవహిస్తూ ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ జాం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు అవసరమైతే ఇల్లందు నుండి మహబూబాబాద్ రాకపోకలు సాగించే వాహనాలను దారి మళ్లించి ఇబ్బందులు కలకుండా చూసేందుకు నామాలపాడు కల్వర్టు పరిసర ప్రాంతాలను వారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపరీతంగా వర్షాలు పడుతున్న కారణంగా మట్టి గోడలు,పాత ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉన్నందున కుటుంబ పెద్దలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాగులు,వంకలు, చెరువులు నిండటం వలన టు వీలర్, ఫోర్ వీలర్స్ ఎవరు కూడా పొంగే వాగులు దాటవద్దని,జోరుగా ప్రవహించే కల్వర్టు లను దాటావద్దన్నారు. పశువుల కాపరులు,రైతులు, వ్యాపారస్తులు, చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. పిడుగులు పడే క్రమంలో ఎవరు చెట్ల క్రింద ఉండవద్దని, వర్షం పడే సమయంలో కరెంటు స్తంభాలు పట్టుకోరాదని, వాటికి దూరంగా ఉండాలని పోలీసు, రెవెన్యూ, ప్రజాపరిషత్ అధికారులు కోరారు.



## ఎమ్మెల్యే కార్యాలయం ముందు వివోఏ ఆశా కార్యకర్తల నిరసన

**-అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తానాన్న ఎమ్మెల్యే కోరం హామీ.**



ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్) - సిఐటియు ఆధ్వర్యంలో వివో ఏ,లు ఆశా ,కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య స్థానిక చెరువు కట్ట వద్ద వన మహోత్సవ కార్యక్రమంలో ఉన్నాడని తెలిసి అక్కడికి వెళ్లిన ఆశా, వివో ఏ,మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య కు అందజేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.అనంతరం సీఐటీయూ మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆశా ,వివోఏ,మధ్యాహ్న భోజన కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వివోఏలు, ఆశాలు అనేక రోజులు సమ్మె చేశారని ఆ సమ్మె సందర్భంగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఆనాడు అనేక శిబిరాలకి కాంగ్రెస్ నాయకులు వచ్చి మేము అధికారంలోకి వస్తే తప్పనిసరిగా ఈ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారని,కావున తక్షణమే వివో ఏ లను, మధ్యాహ్న భోజన కార్మికుల ను ఆషా కార్యకర్తలను రెగ్యులర్ వర్కర్లుగా గుర్తించాలని కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, రావలసిన బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలని పని భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.ఈ నెల 24 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో వీరి ఎజెండాలను పెట్టి చర్చించి పరిష్కరించాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏ, మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ ల జిల్లా నాయకురాలు సుల్తానా, ఆశా జిల్లా నేత చీమల రమణ, ఇల్లందు బాధ్యులు జీ ఉమాదేవి, డీ సునిత, ఈ లత, చంద్రకళ, విమల, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలి

**-దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు**

భద్రాచలం, సూర్య( మేజర్న్యూస్) - అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భద్రాచలం పట్టణం కోర్రాజులగుట్ట సెంటర్లో దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి అల్లాడి జయరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మఇండ్లు,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదల బతుకులు మారడం లేదని, పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు. ఇండ్లు కట్టించుకోలేని నిరుపేదలు అద్దె గృహాల్లో ఉంటూ అద్దెలు కట్టలేక లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అవస్థలు తక్షణమే పేదలను ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పథకం అమలులో తారతమ్య భేదాలు లేకుండా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కట్టి అందించేలా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి పేదలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో శాంతి రాజు, డేగల రాజు,బర్ల రామకృష్ణ , చీకటి దశమ్ బాబు, హరీష్, శ్యాము, యేసు ,కొండ, శ్రీధర్గడ్డ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపల్లెకు పక్కా రహదారుల నిర్మాణానికి కృషి

**- ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం**
**- కనీస మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత**
**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**-రూ.4కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**







లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మారుమూల గ్రామాలకు సైతం రహదారి సౌకర్యం కల్పించి, గ్రామీణులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నానని, కొద్దీ రోజుల్లోనే రహదారుల సమస్య లేని గ్రామాలు ఆవిష్కృతం అవుతాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.లక్షిదేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ల గ్రామ శివారులో రూ.3.50కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణం, లోతువాగు-మాదిగపొలు గ్రామాల మధ్య రూ.12.00లక్షల వ్యయంతో నిర్మించనున్న చప్టా నిర్మాణానికి, రూ.25.00లక్షల వ్యంతో నిర్మించనున్న పెద్దతండా-మన్యతాండా కాజ్ వే నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. జోరువానను సైతం లెక్క చేయకుండా కూనంనేని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇప్పటికే ఎన్ఆర్ఈజిఎస్, డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ పథకాలు, వివిధ గ్రాంట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంగంతా జరుతుతున్నాయని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ సమగ్రాభిరుద్ధికి కట్టుబడి పనిచేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, పిఎసియస్ డైరెక్టర్, సీపీఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఎమ్.వసంత, జగన్మోహన్ రావు, ధర్మరాజు, బోయిన విజయకుమార్, గోవిందు, కుంజా రాంబాబు, ఏఈ మోహన్, డీఈ రామకృష్ణ, ఈఈ వెంకటేశ్వర్లు, ఎంపిడివో చలపతిరావు, తహసీల్దార్ కేఆర్కే ప్రసాద్, ఎమ్ఈవో జుంకిలాల్, ఏఈ రఘురాం, హెచ్ఎం శ్రీనివాసరావు, స్థానిక నాయకులు దీటి లక్ష్మీపతి, ధనుంజయ్, జలీల్ పాషా, కోడి లింగయ్య, అమర్సింగ్, ఉదయ్ కుమార్, రాంబాబు, కంటెం శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, పూర్ణయ్య, బైకానీ కృష్ణ, ఉపేందర్, అర్జున్ రావు, గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీతో రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతుల పాలాభిషేకం

**-అంబరాన్నంటిన కొమరారం రైతుల సంబరాలు**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్)- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిన రూ 2 లక్షల రుణమాఫీలో భాగంగా రూ 1లక్షను నిన్న సుదిమల్లలోను నేడు కొమరారం రైతుల అకౌంట్లో రూ 1,లక్ష వేసి రుణమాఫీ చేయడంతో శుక్రవారం రైతులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కర్గే, రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయడం జరిగిందని, ఆరు గ్యారెంటీలను కూడా విధిగా అమలు చేయడం జరుగుతుందని దానికి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయటం ఆనందంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ మండల రాము అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూణెం సురేందర్,ఎంపీటీసీ రోజా,మండల ప్రధాన కార్యదర్శి ఆర్ఎం కిరణ్, ఎట్టి హరికృష్ణ, చంద్రశేఖర్,రమాదేవి, సతీష్, బానోతు రమేష్, మంచం రమేష్, పూసల నాగేశ్వరరావు, బానోతు రాంబాబు, అశోక్, మాజీ సర్పంచ్లు కల్తీ పద్మ, పాయం స్వాతి,నరేష్, బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.**
**-నిన్న రైతు బంధు, నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**
**-రూ 1కోటి 97 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన కోరం**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే సంక్షేమ పథకాలు రద్దు అవుతాయని ఊదరగొట్టిన టిఆర్ఎస్ అది నాయకులకు చెంపపెట్టుగా నిన్న రైతు బంధు, నేడు కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఇల్లందు వైసీఓ క్లబ్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏదైతే ప్రజలకు ఇస్తామని మేనిఫెస్టో పెట్టి ప్రకటించామో వాటిని ఒక్కొక్కటిగా ఇవ్వడంతో టిఆర్ఎస్ నాయకులు బెంబేలెత్తుతున్నారని వారు అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, దొరల ప్రభుత్వం కాదన్నారు. ఇప్పటికే స్త్రీలకు బస్సుల ద్వారా ఉచితంగా రాష్ట్రమంతా తిరిగే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఉచిత కరెంటు,సబ్సిడీ గ్యాస్, ఆ తర్వాత రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాలను అర్హులైన వారికి ఇచ్చి తీరుతామని ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వం లాగా వాగ్దానాలు చేసి బురిడీ మాటలు మాట్లాడి ప్రజలను బోల్తా కొట్టించే ప్రభుత్వం కాదని వారు అన్నారు. మండల,పట్టణంలో మొత్తం 197 మందికి రూ 1 కోటి 97 లక్షల విలువైన చెక్కుల ద్వారా పంపిణీ చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ చంద్రబాను, ఎమ్మార్వో కోట రవికుమార్, సీఐ బత్తుల సత్యనారాయణ, ఎంపీడీవో ధనరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ బృందం



అశ్వాపురం, సూర్య(మేజర్న్యూస్) - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ప్రభుత్వ విద్యా సంస్థలు సందర్శించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గ కార్యదర్శి అక్కినపల్లి నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యల వలయంగా ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరేటినట్టు వ్యవహరిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు పేరుతో అధికారంలోకి వచ్చి విద్యకు పెద్దపీట వేస్తామని చెప్పి ప్రభుత్వ సంస్థల సమస్యలు పరిష్కరించకుండా కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠశాల రూములు లేక మంచినీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా విద్యార్థుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలు ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలు చేరే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ప్రభుత్వ విద్యని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండలం నాయకులు అనిల్ కుమార్, సాయి, పునీత్ కుమార్ చరణ్ తదుపరులు పాల్గొన్నారు.

# పీవి కాలనీ రోడ్డులో నిద్రామాను చెట్లను కాపాడాలి



**-సామాజిక సేవకులు కర్నే బాబురావు**
**-తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన**

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) -మణుగూరులోని పీవి కాలనీ రోడ్డులో మూఢనమ్మకాలకు నేలకొరుగుతున్న నిద్రామాను చెట్లను కాపాడాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు శుక్రవారం మణుగూరు తహశీల్దార్ వి. రాఘవ రెడ్డి కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు కు సంబంధించి పర్యావరణ పరిరక్షణలో భాగంగా 1978లో సింగరేణి యాజమాన్యం సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పివి కాలనీ కూనవరం గేట్ వరకు ప్రధాన రహదారి కి ఇరువైపులా నిద్రమాను మొక్కలను నాటారని తెలిపారు. నేడు అవి వృక్షాలుగా పెరిగి పాదచారులకు నీడను ఇస్తున్నాయని ఈ రోడ్డులో ఆహ్లాదకర వాతావరణంతో పాటు కంటికి చక్కని అందాన్ని ఇస్తున్నాయన్నారు. కానీ కొంతమంది గృహ యజమానులు మూఢనమ్మకాలతో సెంటిమెంట్ పేరుతో తమ ఇళ్లకు ఎదురుగా ఉన్న చెట్లను నేరుగా నరికితే ఇబ్బందులు ఎదురవుతాయని తెలివిగా కాండం వద్ద పై తొక్కను పెద్ద ఎత్తున చుట్టూ గాటును పెట్టడంతో కొద్ది రోజులకే అవి ఎండిపోతున్నాయన్నారు. చూడటానికి చెట్లు సహజ మరణానికి గురయ్యేలా చేస్తున్నారన్నారన్నారు. కొంతమంది మూర?త్వంతో చెట్లను పచ్చదనాన్ని నాశనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్ అండ్ బి, సింగరేణి పర్యావరణ విభాగం అధికారులు స్పందించేలా రెవెన్యూ శాఖ నుండి తగు ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మార్వో ని విజ్ఞప్తి చేసినట్లు కర్నే బాబురావు తెలిపారు.

# ఐటిసి బంధన్ సంస్థ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు మొక్కలు పంపకం





అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ఐటిసి బంధన్ కార్యాలయంలో శుక్రవారం ఐటిసి బంధన్ లబ్ధిదారులకు, ఒంటరి మహిళలకు మొక్కల పంపకము కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వాపురం ఎంపీడీవో వరప్రసాద్, ఎంపీపీ ముత్తినేని సుజాత, మండల ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు కమటం నరేష్, అగ్రికల్చర్ ఎంఈఓ పోస్టల్ శాఖ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఐటిసి బంధన్ సంస్థ ఏసీ ఉత్తమ కుమార్, బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, వేణుని అభినందించారు. ఐటిసి బంధన్ సంస్థ వారు ఇంతటి మంచి కార్యక్రమాన్ని 2015 నుండి అశ్వాపురం మండలంలో సుమారు 800 మంది నిరుపేద ఒంటరి, వితంతు మహిళలకు ధైర్యం కల్పిస్తూ వారి జీవన ఉపాధికోసం ఆర్థికంగా సహాయం చేస్తూ వారు ప్రతి లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారు చేస్తున్న వృత్తి, కుట్టు మిషన్లు కిరాణా షాపు, కూరగాయలు, ఫ్యాన్సీ ,వివిధ రకాల షాపులను వారే స్వతహాగా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఒక్కొక్క లబ్ధిదారులకు రూ 12వేలు చొప్పున రుణ సౌకర్యం కల్పించారు. ఈ సంస్థ అంచలంచెలుగా మరి ఎంతో ముందుకు నడవాలని నిరుపేద ఒంటరి వితంతు మహిళలకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఇలాంటి సహాయం అందించాలని ఆ సంస్థను కోరారు. అనంతరం లబ్ధిదారులకు మొక్కలను అందజేసి ప్రతి ఇంటిలో మొక్కలను నాటుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంటరి మహిళలు మాట్లాడుతూ ఐటిసి బంధం సంస్థ వారు గ్రామాలలో సర్పంచుల ద్వారా నిజమైన నిరుపేదల ఒంటరి మహిళలను గుర్తించి మాకు ఇంతటి సహాయం చేస్తున్న బంధన సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పోస్టల్ డిపార్ట్మెంట్లో తమకు ఖాతా బుక్కును ఇప్పించారని, రూ 10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ కల్పించారని, ఐటిసి బందం సంస్థ వారికి ఎంతో రుణపడి ఉన్నామని ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ వారు జగన్, మేఘన, శ్రీలక్ష్మి ,పూజిత,లబ్ధిదారులు బంధన్ సంస్థ నిర్వాహకులు ఏసీ ఉత్తమకుమార్, బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, వేణు, చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో 209 మంది రైతులకు రుణమాఫీ



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) -మణుగూరులో 209 మంది రైతులకు గాను రూ 73 లక్షల, 45 వేల, 34లు రుణమాఫీ అయినట్లు మణుగూరు డిసిసిబి బ్యాంకు మేనేజర్ బాలరాజు చెప్పారు.మరికొద్ది రోజుల్లో మిగతా వారి కూడా రుణమాఫీ వస్తుందని మేనేజర్ తెలిపారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి



భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్)-భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ, నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఏరియా హాస్పిటల్లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న పనిచేస్తున్న 80 మంది కాంట్రాక్ట్ కార్మికులు శానిటేషన్, పేషంట్ కేర్ ,సెక్యూరిటీ, ఇతర అనేక డిపార్ట్మెంట్లో పని చేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నిసార్లు సూపరిండెంట్ కు స్థానిక ఎమ్మెల్యేకి మెమోరంటాల ద్వారా తెలియచేయగా కాంట్రాక్టర్ తో మాట్లాడి ఈనెల 19లోపు జీతాలు వేస్తారని తెలియజేసారు.ఈనెల 20వ తేదీ వరకు చూసి 21 నుండి సమ్మెకు వెళతామని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన కాంట్రాక్ట్ కార్మికుల వెతలు బాధలు తీరటం లేదని ఇచ్చే అరకొర వేతనాలు కూడా సకాలంలో ప్రతినెల ఇవ్వకపోవడం వల్ల అప్పులు కూడా పుట్టని దుస్థితి ఏర్పడిందని ఇటువంటి అనివార్య పరిస్థితుల్లో సమ్మెకు వెళున్నామని ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం స్వామి ఏరియా హాస్పిటల్ బాధ్యులు రమాదేవి ,కృష్ణ, నరసింహారావు, గీత, మమత రమణమ్మ, రమేషు తదితరులు పాల్గొన్నారు.

# తాలిపేరు ప్రాజెక్టుకు పోటెత్తుతున్న వరద

చర్ల,సూర్య (మేజర్ న్యూస్) - చర్ల మండలంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ఎగువన ఉన్న ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ సుకుమా జిల్లాల వాగులు, వంకల నుండి వస్తున్న వరద ప్రవాహం తోడవడంతో చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు రిజర్వాయర్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. శుక్రవారం ఉదయం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లోగా 53405 క్యూసెక్కుల నీరు రావడంతో అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్టు 25 గేట్లలో 24 గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేసారు. సాయంత్రం వరద ప్రవాహం కాస్త తగ్గి ఇన్ ఫ్లో 24379 క్యూసెక్కులు రావడంతో 24 గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేసారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 74 మీటర్లు కాగా శుక్రవారం సాయంత్రానికి 71.51 మీటర్లుగా నమోదయిందని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. తాలిపేరు ప్రాజెక్టుకు లోతట్టున ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



# కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే శిలాశాసనమే

చర్ల, సూర్య (మేజర్న్యూస్)- కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే ఆ మాట శిలాశాసనమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమలమర్రి మురళీకృష్ణ అన్నారు. రైతు నేస్తం పథకం కింద రైతులకు రుణమాఫీ చేసినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చర్ల మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చీమలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ చెప్పిన సమయానికంటే ముందుగానే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రైతుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రూ 28 కోట్లు రైతు రుణమాఫీ చేయలేకపోయారని, ఆర్థికంగా భారమతున్నాగానీ రైతుల శ్రేయస్సు కోసం రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిరూపించిందన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, గుండెపూడి భాస్కరరావు, జవ్వాది రవికుమార్, చీమకుర్తి వీరభద్రం, గుండెపూడి సతీష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ కార్యదర్శి చీమకుర్తి సాయి చరణ్, ఆవుల పుల్లారావు, తాటి రామకృష్ణ, యాలం రమేష్, బండి వేణు, ఆలం ఈశ్వర్, సిరిపురపు శివ, బోళ్ళ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయండి

- కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్) - ఈనెల 21న ఇల్లెందులో జరుగు తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటర్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్టియు) రాష్ట్ర 5వ మహసభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కుసారంగపాణి, ఆటో,మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ సహాయ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బొగ్గు గనుల వేలం పాటను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని, కార్మిక వ్యతిరేఖ నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు నాయకులు రామిశెట్టి నరసింహారావు, తొగర సామెల్,డి. నూనేశ్వరరావు, రాజులోథ్,రేసు అంజయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు,సూర్య(మేజర్న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, పశువుల కాపరులు, పంటపొలాలకు వెళ్లే వారు వాగులు, వంకలు దాటవద్దన్నారు. అదేవిధంగా వాగులు,వంకలు, చెరువులు వద్ద చేపలు పట్టేందుకు వెళ్లోద్దని, గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్న పిల్లలు వాగులు, వంకలు వద్దకు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులను బయటకు వెళ్ళకుండా ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పునరుద్ధరణ, పునరావాస చర్యలు చేపట్టాలి

**- వర్ష బాధిత కుటుంబాలను ఆదుకోవాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు, వదలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని, ఇండ్లు కోల్పోయిన పేదలకు, ముంపుకు గురైన గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా అధికారులను కోరారు. స్థానిక శేషగిరిభవంలో అయన మాట్లాడుతూ వర్షాలు, వాదాలతో అశ్వారావుపేట మండలం పెద్దవాగు ప్రాజెక్టుకు గండిపడి సమీప గ్రామాలు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లా అధికార యంత్రంగం అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టడం అభినందనీయమని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా నిత్యం పర్యవేక్షించాలని కోరారు. ములకలపల్లి మండలంలో ముత్యాలమ్మవాగు పొంగిపొర్లడంతో సుమారు 15గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని, తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కోరారు. పినపాక మండల పరిధిలోని పులుసుబొంత పెద్దవాగు ఉప్పొంగడంతో ఈ మండలంలో సుమారు 60 ఎకరాల్లో పంటపొలాలు కోతకుగురై రైతులు నష్టపోయారని వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పారిశుద్ద్యం లోపించి ప్రజలు, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు రోగాలబారినపడే ప్రమాదం ఉందని, వైద్యశాఖ అప్రమత్తమై హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేసి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మరికొద్ది రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తమై ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సాబీర్ పాషా కోరారు.

## మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

**– ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు రాజేందర్,**



మణుగూరు,సూర్య(మేజర్న్యూస్) –మణుగూరు మున్సిపాలిటీ కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజేందర్ మున్సిపల్ అధికారులను కోరారు. శుక్రవారం మున్సిపల్ అధికారులకు పలు డిమాండ్లతో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు మున్సిపాలిటీలో పబ్లిక్ హెల్త్ వర్కర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్స్, వాటర్ సప్లై వర్కర్స్, ఎలక్ట్రీషియన్, రికార్డ్ అసిస్టెంట్స్, సానిటరీ జవాన్స్, డ్రైవర్స్, అటెండర్స్ గా మొత్తం 56 మంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. వీరంతా చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. పిఆర్ సి నివేదిక ప్రకారం 2021 జూన్ నుండి జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు పెరిగిన వేతనాలు చెల్లించవలసి ఉండగా 2023 మే నుండి చెల్లిస్తున్నారన్నారు. సుమారు 2 సంవత్సరాల ఏరియర్స్ వివిధ కేటగిరీల కార్మికులకు ఒక్కొక్కరికి సుమారుగా రూ 80 వేల నుండి రూ 1లక్ష వరకు చెల్లించాలన్నారు. అదేవిధంగా ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించవలసి ఉందన్నారు. అదేవిధంగా రెయిన్ కోట్లు, యూనిఫామ్, చెప్పులు, మాస్కులు, గ్లౌజులు, బెల్లం తదితర రక్షణ పరికరాలను కూడా తక్షణమే అందించవలసి ఉన్నదన్నారు. ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రక్షణ పరికరాలు అన్ని అందించాలని మున్సిపల్ అధికారులను కోరారు. సమస్యలను ఆగస్టు 3 లోపు పరిష్కరించకుంటే ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్ టియు మణుగూరు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. వెంకటేశ్వర్లు, పి. లక్ష్మీనారాయణ నాయకులు పి. నరసింహారావు, సిహెచ్. నరసింహారావు, పి. రవి తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలి

**-కిన్నెరసాని ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కిన్నెరసాని రిజర్వాయర్ లోకి భారీగా వరద నీరు చేరుతుండడంతో అక్కడ ప్రస్తుత పరిస్థితిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులను ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో,అవుట్ ఫ్లో,స్టోరేజ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిన్నెరసాని నది పరివాహక లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. రాబోయే రెండు రోజులు కూడా భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. కిన్నెరసాని నది గేట్లు ఓపెన్ చేసే సమయాల్లో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఎప్పటికప్పుడు పరిస్థితిని గురించి సమాచారాన్ని సేకరించి అవసరమైతే అక్కడికి చేరుకొని ప్రజలకు అండగా ఉండాలని తెలియజేసారు. అనంతరం రాజాపురం, యానాంబైలు గ్రామాల మధ్యలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ ను సందర్శించారు.



## ప్రభుత్వ ఉద్యోగం ఉందనే అహంకారంతో ప్రభుత్వ భూముల ఆక్రమణ

**–జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జోక్యం చేసుకోవాలి**
**–అభ్యుదయ గిరిజన సంఘం మండల కన్వీనర్ గొగ్గలి రవి**



కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్, సులబ్ కాంప్లెక్స్ లకు కేటాయించిన స్థలాన్ని కొందరు దౌర్జన్యంగా ప్రభుత్వ ఉద్యోగం పెద్ద హొదాలో ఉన్నామనే అహంకారంతో దర్జాగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారని అభ్యుదయ గిరిజన సంఘం మండల కన్వీనర్ గొగ్గలి రవి కోరారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ స్వయానా మండల తాసిల్దార్ ఏర్పాటుచేసిన ప్రభుత్వ భూముల బోర్డును, భూమికి వేయబడిన ఫెన్సింగ్ ధ్వంసం చేశారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. కరకగూడెంలో ఆర్టీసీ బస్టాండు నిర్మాణం ఎన్నో ఏండ్ల ప్రజల ఆకాంక్ష అని ప్రస్తుతం ఆకాంక్ష నెరవేరబోతున్న తరుణంలో ఇటువంటి దౌర్జన్యపూరిత ఆక్రమణలు సరికాదని ప్రభుత్వంలో ఉండబడిన అధికారులే ప్రభుత్వ భూములను యదేచ్ఛగా స్వాహా చేస్తుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. సామాన్యులపై చూపించే అధికార దర్పం భూ ఆక్రమణలకు పాల్పడే ప్రభుత్వ అధికారులకు ఉండదా అని సామాన్య ప్రజలకు ఒక న్యాయం ప్రభుత్వంలో ఉండబడిన అధికారులకు ఒక న్యాయమా అని వారు ఎద్దేవా చేశారు. ఈ ఘటనపై తక్షణమే జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేయాలని వారిపై చట్టపరిమానా చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి-డిఎస్పి సతీష్




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – రాగల రెండు రోజులపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు భారీ అత్యంత భారీ వర్షాలు కురిస్తేనే వాతావరణ శాఖ ద్వారా రెడ్ అలర్ట్ జారీ చేయడం జరిగిందని పాల్వంచ డిఎస్ పి సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని, ముఖ్యంగా పశువుల కాపరులు, చిన్న చిన్న వాగుల పక్కన ఉండే పంటపొలాల యజమానులు, గోదావరి పరివాహక ప్రాంత గ్రామ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో గోదావరిలోకి వెళ్లకూడదన్నారు. ప్రజలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 100 డయల్, పాల్వంచ డివిజన్, బూర్గంపహాడ్ వ్ పోలీస్ వారిని సంప్రదించాల్సిందిగా కోరారు. అదేవిధంగా గ్రామాల్లో పరిసరలో ఉండే చిన్న చిన్న వాగులు వద్దకు చేపలు పట్టడానికి చిన్న పిల్లలు వెళుతూ ఉంటారు కావున ప్రజలు దయచేసి పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో చిన్న వాగుల వద్దకు గాని ఎక్కడ గాని పంపకూడదని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

## దీపా దాస్ మున్షీ ని మర్యాదపూర్వకంగా కలిసిన శీలం శ్రీనివాస్

కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్) – ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ కేరళ, లక్షద్వీప్, తెలంగాణ రాష్ట్రాల ఇన్చార్జ్ మాజీ కేంద్ర మంత్రి దీపా దాస్ మున్షీ ని ఖమ్మం కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమాని శీలం శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కురియన్ కమిటీ పరిశీలనలు, దేశంలో ఇండియా కూటమి ముందున్న సానుకూలతలు సవాళ్లు వంటి పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిజం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ ఫలాలు ఒక్కొక్కటిగా ప్రజలకందుతున్న తీరు, రైతు రుణమాఫీతో లక్షలాది రైతన్నల ఆనందోత్సాహాల సంబరాలను వారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు.



# రైతు ఋణమాఫీ అన్నదాతలకు వరం-బండారు..

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**



రైతు ఋణమాఫీ అన్నదాతలకు వరం అని, అన్నదాతల కళ్ళల్లో ఆనందం కనిపించిందని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నరసింహా రావు అన్నారు..శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఋణమాఫీ చేసి,మళ్లీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో రుణమాఫీ ద్వారా అన్నదాత ల్లో ఆనందం వచ్చిందని అన్నారు. సోనియా రాహుల్ గాంధీ ఆలోచన ఆదర్శాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సారథ్యంలో కాంగ్రెస్ సర్కారు అందించిన రైతు ఋణమాఫీ అని అన్నారు. ఎన్నికల వేళలో రాహుల్ గాంధీ చేసిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఎర్రుపాలెం మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి మండలంలో తల్లిని హత్యచేసిన కొడుకుని అరెస్టు..

## -తల్లి పెన్షన్ డబ్బులు ఇవ్వలేదని హత్య ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 19)సమాజం తల దించుకునే విధంగా కన్న తల్లిని హత్య చేసిన కుమారుడిని కారేపల్లి పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.దీనికి సంబంధించి సీఐ తిరుపతిరెడ్డి తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన గుగులోత్ సక్రి ఈనెల 15.07.2024 న రాత్రి హత్యకు గురైంది.వృద్దురాలు సక్రి సెల్ ఫోన్ కు కూతుళ్లు ఫోన్ చేస్తున్న ఎత్తక పోవటంతో 16వ తేది సాయంత్రం చుట్టుపక్కల వారు ఇంటికి వచ్చి చూడగా వృద్దురాలు రక్తపు మడుగులో పడి ఉంది.సంఘటనస్థలాన్ని పరిశీలించిన సీఐ డాగ్ స్క్వాడ్,క్లూస్ టీమ్‌ను రంగంలోకి దింపి విచారించారు. వృద్దురాలి పెద్దకుమారుడు గుగులోత్ భీముడు హైదారాబాద్‌లో ఉంటూ కూలీ పనులు చేస్తుంటాడు.డాగ్ స్క్వాడ్ గుగులోత్ భీముడు అత్తమామల ఇంటికి వెళ్ళి వచ్చాడని.పోలీసులు ఆ దిశగా విచారణ చేపట్టారు.తన తల్లి పెన్షన్ డబ్బులు ఇవ్వక పోవటంతో హైజరాబాద్ నుండి భాగ్యనగర్‌తండాలోని తల్లి సక్రి ఇంటికి వచ్చి అమెను కర్రతో తలపై కొట్టి చంపాడు.అనుమానం రాకుండా ఇంటికి తలుపు బయట గొల్లం పెట్టి హైదరాబాద్ వెళ్ళిపోయాడు.భీముడు నేరం ఒప్పుకోవటంతో అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తిరుపతిరెడ్డి తెలిపారు.

# దీపా దాస్ మున్షీని కలిసిన శీలం శ్రీనివాస్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ కేరళ, లక్షద్వీప్, తెలంగాణ రాష్ట్రాల ఇన్చార్జ్ మాజీ కేంద్ర మంత్రివర్యులు దీపా దాస్ మున్షీని ఖమ్మం కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమాని శీలం శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో కురియన్ కమిటీ పరిశీలనలు, దేశంలో ఇండియా కూటమి ముందున్న సానుకూలతలు సవాళ్లు వంటి పలు అంశాలపై చర్చిస్తూ..కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జీ ఇచ్చిన మాటను నిజం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ ఫలాలు ఒక్కొక్కటిగా ప్రజలకందుతున్న తీరు, రైతు రుణమాఫీతో లక్షలాది రైతన్నల ఆనందోత్సాహాల సంబరాలను వారితో పంచుకోవడం జరిగింది.

# రుణమాఫీ సందర్భంగా మార్కెట్‌లో సంబరాలు







**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం గ్రేన్ మార్కెట్లో రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తాం అని చెప్పడం జరిగింది.

ఈ హామీలో భాగంగా మన ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా రెండు విడతలుగా రుణమాఫీని చేయడం జరుగుతుంది అందులో భాగంగా మొదటి లక్ష రూపాయల రుణమాఫీ లో భాగంగా నిన్న ప్రభుత్వం లక్షల మంది రైతులకు లక్ష లోపల మంజూరు చేసింది కావున ఈ సందర్భంగా రైతులు ఆనంద ఉత్సవాల్లో మునిగి తేలారు. ఈ సందర్భంగా గ్రేయిన్ మార్కెట్లో శుక్రవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు నాయకులు మిఠాయి పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.వ్యవసాయ మార్కెట్ లో రైతులు కమిషన్ దారులు దడవాయులు కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో పెద్ద ఎత్తున బాణాసంచా టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. దేశంలోనే అతిపెద్ద మొత్తంలో రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందని వక్తలు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరావునగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్,మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధా కిషోర్, గుత్తా వెంకటేశ్వర్ రావు, నగర కార్పొరేటర్లు కమర్తపు మురళీ,మలిదు జగన్,కొప్పెర ఉపేందర్,ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారి తల్లాడ రమేష్ దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల వెంకటేశ్వర్లు, ఎగుమతి శాఖ అధ్యక్షుడు నల్లమల ఆనంద్, నగర ఓబీసీ ఛైర్మన్ బాణాల లక్ష్మణ్. తాతా రఘురాం. ఎర్రగర్ల హనుమంతరావు. మేళ్లచెరువు వేంకటేశ్వర రావు, ట్రాలి సంఘం నున్నా మాధవ రావు బొమ్మా ఉదయ్, వెన్నా శ్రీధర్ బాబు, బాదే రవి, బుర్లె లక్ష్మి నారాయణ,కైలాసపు వేణు ఎంపిటీసీ నల్లమోతు లక్ష్మయ్య,జహీర్, సాదే శంకర్ బోజెడ్ల సత్య నారాయణ, తుపాకుల మధు మేకల అశోక్ మరియు దడవాయ సంఘ నాయకులు ర్యాలీ సంఘ నాయకులు కార్మికులు రైతులు రైతు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం

**– మద్దులపల్లిలో శాశ్వత భవనం ఏర్పాటుకు మంత్రి పొంగులేటి కృషి**

**– కాంటూర్ సర్వే పూర్తి చేసిన జెఎన్టీయూ అధికారులు, – త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు**

**సూర్య బ్యూరో/ఖమ్మం,రూరల్ :**






మంత్రి పొంగులేటి చొరవతో పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవెన్యూ పరిధిలో కళాశాలకు కేటాయించిన ముప్పై ఎకరాల్లో శాశ్వత భవనం నిర్మాణం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ప్రభుత్వం ఎన్నికల స్టంట్ లో భాగంగా జెఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినప్పటికీ దాని నిర్మాణంపై శ్రద్ధ పెట్టలేదు. ప్రస్తుతం కళాశాలను అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాలకు శాశ్వత భవనం ఉండేలా కృషి చేస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం జెఎన్టీయూ అధికారులు కాంటూర్ సర్వేను పూర్తి చేశారు. భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని ప్రణాళికలను రూపొందించారు. జెఎన్టీయూహెచ్ డైరెక్టర్లు, ప్రొఫెసర్లు డాక్టర్ వి.వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ బి. రవీంద్ర రెడ్డి, డాక్టర్ డి.రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ సర్వేయర్ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించారు. త్వరలోనే శంకుస్థాపన చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జెఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు తెలిపారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం....ఎం ఎల్ ఎ రాందాస్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**



ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలంగాణ రాష్ట్ర వైరా ఎం ఎల్ ఏ మాలోతు.రాందాస్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని శ్రీరామ కల్యాణ మండపంలో తహశీల్దార్ రాంబాబు అధ్యక్షతన మంజూరైనచెక్కుల పంపిణీ కార్యక్రమానికి శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ ఎం ఎల్ ఏ రాందాస్ హాజరై ముఖ్యమంత్రి సహాయ నిధి ,కళ్యాణలక్ష్మి,షాధి ముబారక్ చెక్కులను తన చేతుల మీదగా లబ్ధిదారులకు అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హ్వత ఉన్న ప్రతి ఒక్కరి అందుతాయని ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీ పథకాలలో ఒకోకటిగా అమలు చేస్తూన్నామని దానిలో భాగంగా రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొర్రా.రాజశేఖర్,సూరంపల్లి.రామారావు,మాజీ ఎంపిపి గోసు. మధు, ఆత్మకమిటి ఛైర్మన్ కోసూరి.శ్రీను,వడ్డే. నారాయణ, పరిక పల్లి. శ్రీను,కొనకంచి.స్వర్ణలత,సొసైటీ ఛైర్మన్,వైస్ ఛైర్మన్ చేరుకు మల్లి. రవి,నెల్లూరి.రమేష్,షేక్.మస్తాన్, పోట్లపల్లి.శ్రీను,రాయల. పుల్లయ్య, జిల్లా.మహేష్,పగడాల.నగేష్,బాలాజీ,జిల్లా.మహేష్ పాల్గొన్నారు.

# రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యం




**– రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –రైతుల శ్రేయస్సే ధ్యేయంగా, వారి సంక్షేమానికి నిత్యం పాటుపడుతున్న రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యం అని డీసీఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ 2 లక్షల రుణమాఫీ పథకానికి శ్రీకారం చుట్టి రూ 1 లక్ష రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం చేసిన రుణమాఫీని హర్షిస్తూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురంలో రైతు సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్వాల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత పార్లమెంట్ ప్రతిపక్ష నేత (లీడర్ ఆఫ్ అపోజిషన్), అఖిల భారత కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. పాండురంగాపురం గ్రామంలో ప్రభాత్ నగర్, సూరారం గ్రామాల రైతులు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఒకే దఫా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చారిత్రాత్మకమన్నారు. గతంలో వై ఎస్ హయాంలో ప్రధానిగా మన్మోహన్ సింగ్, ఇప్పుడు రేవంత్ రెడ్డి ల ఆద్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలే రూ. 2 లక్షల రుణమాఫీ చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోండం వెంకన్న, ఎంపీటీసీ భూక్యా శంకర్, సొసైటీ డైరెక్టర్లు సామా జనార్ధనరెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, మాజీ డైరెక్టర్లు ఆడెపు చిన్న వెంకట్రామయ్య, కల్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి భువన సుందర్‌రెడ్డి, సామా వెంకట్‌రెడ్డి, సాదం రామకృష్ణ, కలగల్లు నాగిరెడ్డి, బొబ్బల జీవన్‌రెడ్డి, మార్గం అంకయ్య, వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, మసనం శ్రీనివాస్, పైడిపల్లి మహేష్, అజ్మీరా జగదీష్, ఉండేటి శాంతివర్ధన్, కట్టా వెంకట్రామయ్య, మల్లం వెంకన్న, కూరాకుల వెంకన్న, భూక్యా హుస్సేన్, గార్ల శ్రీను, పిట్టల శివ, ఇస్లావత్ లాలు, యాకుబ్ రెడ్డి, వీరభద్రం, బిచ్చ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలను రద్దు చేసి పాత చట్టాలను అమలు చేయాలి

**– రాష్ట్రంలో గంజాయి మహమ్మారిని పూర్తిగా అరికట్టాలి**

**– ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి**




చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్త చట్టాలను రద్దుచేసి పాత చట్టాలను అమలు చేయాలని, అలాగే రాష్ట్రంలో గంజాయి అనే మహమ్మారిని పూర్తిగా అరికట్టాలని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కొత్తగూడెం శేషగిరి భవన్లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పలుచోట్ల చిన్నపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలన్నారు. చట్టాలను పక్కద్బందీగా అమలు చేయాలని, స్థానిక సంస్థలలో మహిళలకు రాజకీయ చైతన్యవంతులు అవ్వాలని 50 శాతం రిజర్వేషన్లు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకురాలు భూలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మజ, ఆర్గనైజ్ సెక్రటరీ కరిష రత్నకుమారి, సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి, కోశాధికారి షాహిన్, సీనియర్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు మేదిని లక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, ధనలక్ష్మి, పల్నాటి వీణ, సమ్మక్క, ఎస్. విజయలక్ష్మి, మానస, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి వివోఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – గ్రేడింగ్‌తో ఐకెపి వివోఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ ఐకెపీ వీ.వో.ఏ లు పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందచేసినట్లు విఓఎ సంఘం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీవోఏ సంఘం మండలద్యక్షుడు దొడ్డి రాము, ఉపాద్యక్షులు తాళ్ళపల్లి వెంకటనారాయణలు మాట్లాడుతూ గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా కనీస వేతనం రూ. 26 వేలు సెర్ప్ నుంచి ఇవ్వాలని కోరారు. అలాగే జీవో నెంబరు 58 ని సవరించి రూ. 10 లక్షల సాధారణబీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అలాగే, ఒకే రకమైన యూనిఫామ్‌ను ప్రభుత్వం అందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రభుత్వ హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వివోఎ సంఘం మండల కార్యధర్శి వనపర్తి జయశ్రీ, పాయం నాగేశ్వరావు, వగలబోయిన కళ్యాణ్, బొమ్మెర రామనరసయ్య, రమణ, రాజశేఖర్, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వరదల పట్ల అప్రమతంగా ఉండాలి

## :జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) – ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా జితేష్ వి. పాటిల్ కలెక్టర్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ లు ,ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు మరియు జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు మరియు వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులు అన్ని ప్రాజెక్టుల వద్ద ఇసుక బస్తాలు అందుబాటులో ఉంచాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రాజెక్టుల వద్ద గేట్లు తెరుచు సమయం ముందుగా క్రింద ఉన్న గ్రామాలకు తెలియజేయాలని ఆదేశించారు. నీరు క్రిందకి వదిలిన వెంటనే తాసిల్దారులు, ఎంపీడీవోలు అన్ని గ్రామాలకు చాటింపు ద్వారా తెలియజేయాలని, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ప్రతి గ్రామాలలో పునరావాస కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. అన్ని గ్రామాలలో మరమ్మతులకు గురైన బ్రిడ్జిలు గుర్తించి వాటికి తగిన మరమ్మత్తులను సత్వరమే పూర్తి చేయాలని తెలిపారు. వరద సాయం కు కావలసిన పనిముట్లు లైట్లు, మైకులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ సెక్రెటరీ కి మైకు మరియు టార్చ్ లైట్ అందజేస్తామని తెలిపారు. తాసిల్దారులు అందరికీ వరద నష్టం పై ఇచ్చే పరిహారంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలు అప్రమత్తంగా ఉంటూ వరద అనంతరం గ్రామాల్లో కరెంటు మరియు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో తక్షణమే పారిశుద్ధ్యం చేపట్టి బ్లీచింగ్ చెయ్యాలని తెలిపారు. వరద బాధితులకు కావలసిన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వరద బాధితులకు పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు కల్పించాలని తాసిల్దారులను ఆదేశించారు. వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అవసరమైతే హెలికాప్టర్ మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. దీనికిగాను సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మణుగూరు, భద్రాచలం, అశ్వరావుపేట, మరియు చర్ల లో బోట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఇద్దరికీ లొకేషన్ మరియు వరద సంబంధించిన సమాచారం పంపే విధంగా తగిన శిక్షణ ఇవ్వవలసిందిగా తెలిపారు. అధికారులందరూ శ్రద్ధతో తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వరద సహాయానికి కావలసిన పరికరాలు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు నివేదిక సమర్పించాలని తెలిపారు.

# చంద్రశేఖర్ ఎందరికో ఆదర్శం.

**–మాజీ పి డి ఎస్ యు కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి తోకల రమేష్.**



కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– చంద్రశేఖర్ ఎంతోమంది విద్యార్థులకు చైతన్య పెంపొందించి, ధైర్యాన్ని నెలకొల్పినటువంటి నాయకుడని మాజీ పి డి ఎస్ యు కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ అన్నారు. 1997 లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకే పార్టీగా ఉన్నప్పుడు తాను ఇంటర్మీడియట్ చదువుతూ ఇల్లందులో చంద్రశేఖర్ ని కలుసుకోవడం జరిగిందని అది కూడా సాయిధలంలో ఉన్నప్పుడు పలకరించి ఆదరించి మంచి నడవడిక నేర్పుతూ నాయకుడిగా ఎదిగేందుకు కృషి చేసినవంటి నాయకుడని తనలాంటి చాలా మందికి రాజకీయ గురువుగా ఉంటూ విప్లవజమాల్లో తనదైన శైలిని నడిపిస్తూ ఎన్నో ఎదురుదెబ్బలు జరిగినప్పటికీ వాటన్నిటినీ ఎదుర్కొంటూ తనతో ఉన్న అందరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారి సమస్యలను కూడా తన సమస్యలుగా భావించి ముందుండి నడిచిన వ్యక్తిని తోకల రమేష్ తెలిపారు. ఉద్యమంలో ఉన్నవారికి, లేనివారికైనా ఎవరికైనా చంద్రశేఖర్ ని ఆశ్రయిస్తే తనదైన మనసుతో సహాయాన్ని అందించడంలో అగ్రభాగంలో నిలిచేవాడని ఉద్యమ పోరాటాలను విద్యార్థులకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు ఎలా పని చేయాలి ప్రత్యర్థులను ఎలా ఎదుర్కోవాలి అనే మనోధైర్యాలను పెంపొందిస్తూ అందరికీ ఆదర్శవంతంగా నిలిచేవాడన్నారు. ఆయన సంరక్షణలోనే ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాలలో ప్రగతిశీల ఉద్యమాలలో అగ్రభాగాల నిలిచి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలకు విద్యార్థులకు అందరికీ దగ్గరగా ఉద్యమాలు చేసి ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపును వచ్చే విధంగా సహాయ సహకారాలు అందించినటువంటి రాయల చంద్రశేఖర్ మృతి జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. తాను ఎక్కడ ఉన్నా ఆనందించినటువంటి ఉద్యమస్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.

# భారీ వర్ష సూచనతో ప్రజలను అప్రమత్తం చేసిన జూలూరుపాడు పోలీస్

**-వాగులు,చెప్టాలను పరిశీలించిన ఎస్సై రాణా ప్రతాప్**

**-వరదలు ప్రవాహం దృశ్య వాగుల్లో చేపల వేటకు వెళ్ళవద్దని హితవు**



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని వాగులు, చెప్టాలు, వంతెన, చెరువులను శుక్రవారం జూలూరుపాడు ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ పరిశీలించారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మండల ప్రజలను అప్రమత్తం చేసారు. గుండ్లరేవు, అన్నారుపాడు, పడమటి నరసాపురం, వాగొడ్డు తండా, కాకర్ల, జడలచింత గ్రామాల సమీపంలోని వంతెనలను పోలీస్ సిబ్బంది తొ కలసి పరిశీలించారు. వర్షాలు భారీగా సంభవించే అవకాశం ఉన్నందున రాబోవు 3 రోజులవరకు చెరువులు, వాగులు, కుంటల వద్దకు వెళ్ళవద్దని సూచించారు. మండలంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల ధాటికి వంతెనలపై నుంచి వరద ప్రవహించే సమయంలో వంతెనలు దాటవద్దని సూచించారు. భారీ వర్షాలు ఉన్నందున వ్యవసాయ పనులకు వెళ్ళే రైతులు, పశువులు,మేకల కాపరులు పిడుగు పాటుకు గురవ్వకుండా ఇళ్ల వద్దనే ఉండాలన్నారు. చెరువులు, వాగుల్లో చేపల వేటకు వెళ్ళ వద్దని, వరద ప్రవాహంలొ వాగుల లోతు అంచనా తెలియక మునిగిపోయి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అత్యవసర సమయంలో తప్ప ప్రజలు ఇంటి నుండి బయటకు రావద్దని సూచించారు. వర్షాల ధాటికి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని, వరద సహాయ చర్యల కొరకు పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలొ పోలీస్ సిబ్బంది వెంకట్, సురేష్,రామకృష్ణ పాల్గొన్నారు.

# మొక్కుబడిగా విధులు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఎం పార్టీ డిమాండ్**

**-ఉద్యోగుల సమయపాలనపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి**



కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - అధిక వర్షపాతం నమోదయ్యే సంకేతాలు ప్రభుత్వం వైపు నుండి ఇస్తున్నప్పటికీ ఉద్యోగుల విధులకు మొక్కుబడిగానే హాజరవుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమరం కాంతారావు ఆరోపించారు. రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు పడుతున్నప్పటికీ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం సంకేతాలిస్తున్న తరుణంలో మండలంలో విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులు ఇస్టా రీతిన సమయపాలన విధులకు హాజరవుతున్నారన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మండల కేంద్రంలోని ఉండాలని ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటూ విధులు నిర్వహిస్తున్నారని వరదల సమయంలో సెలవులకు కూడా మినహాయింపు ఉన్న పరిస్థితుల్లో అధికారుల సమయపాలన మొక్కుబడిగా నిర్వర్తించడం సరైనది కాదన్నారు. దీనిపై త్వరలో కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా ఇటువంటివి తగదని జిల్లా కలెక్టర్ తక్షణమే పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# ప్రతి అడుగులో ధైర్యం... బాధితులకు భరోసా..

**-నేనున్నానని అభయమిచ్చిన ఎమ్మెల్యే జారే..**





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల కోసం శుక్రవారం మండల పర్యటన కొనసాగించి నేనున్నానంటూ ప్రజలకు అభయమిస్తూ ముందుకు సాగారు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ముందుగా మందలపల్లి బస్టాండ్ ను పరిశీలించారు. బస్టాండ్ లోకి భారీగా వరద నీరు చేరి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతున్నదనే సమాచారం అందుకున్న ఎమ్మెల్యే జారే సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా బస్టాండ్ ప్రహరీ గోడ వివాదానికి ఆయన పరిష్కార మార్గాలను ఆర్టీసీ అధికారులకు తెలిపారు. ఈ క్రమంలోనే వరదల కారణంగా కొట్టుకుపోయిన రహదారులను ఆయన పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఈ దిశలోనే వరద నీరు ఇళ్లల్లోకి చేరిన గ్రామాలలో ఆయన పర్యటించి మీరు చేరిన నివాసితులను ఆయన పరామర్శించారు. వర్షాకాలంలో ఇళ్లల్లోకి నీరు చేరకుండా పగడ్బందీగా చర్యలు చేపడతానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఎటువంటి తుఫానులు సంభవించిన భయపడాల్సిన అవసరం లేదని ప్రజల కోసం తన తుది శ్వాస వరకు ప్రజాక్షేత్రంలో ఉంటానని బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రతి వర్షాకాలం సీజన్లో వర్షపు నీరుతో బాధపడుతున్న పలు గ్రామాలలో ఆయన పర్యటించి త్వరలోనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు మందలపల్లి కాంగ్రెస్ నాయకులు పర్వతనేని ప్రసాద్, తదితర కార్యకర్తలు ఉన్నారు.

# సీతారామ డిజైన్ మార్చి ఇల్లందు ఏజెన్సీకి అన్యాయం చేస్తున్నారు

**- ముగ్గురు మంత్రులు నియోజకవర్గాన్ని చిన్నచూపు చూడడం విచారకరం**

**- ఎమ్మెల్యే కోరం అఖిలపక్ష నేతలను ముఖ్యమంత్రి కి కల్పించాలి**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని ని కలిసి వినతి పత్రం సమర్పించిన అఖిలపక్ష నేతలు**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-సీతారామ ప్రాజెక్టు డిజైన్ ను మార్చి ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేయడం సమంజసం కాదని అఖిలపక్ష నేతలైన మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, రైతు సంఘం నాయకులు ఏపూరి బ్రహ్మం, బంధం నాగయ్య, సిపిఎం పార్టీ నాయకులు నభి, నూతలపాటి వెంకటేశ్వర్లు, భానోత్ రామ్ సింగ్, పరుచూరి వెంకటేశ్వరరావు, సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ నాయకులు షేక్ యాకూబ్ షా వలి లు కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు కు గోడును వినిపించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కోరం కనకయ్య కల్పించుకొని అసెంబ్లీలో లేవనెత్తాలని, అఖిలపక్ష నేతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లి కలిపించి చర్చించాలని అఖిలపక్ష నేతలు కోరారు. గోదావరి జలాలను కృష్ణ నది ఆయకట్టు రైతులకు తరలించే ముందు ఇల్లందు నియోజకవర్గ రైతుల అవసరాలను తీర్చాలని, అటు తర్వాతే ఇతర ప్రాంతాలకు గోదావరి జరాలను తరలించాలని వారు డిమాండ్ చేశారు. ఉభయ జిల్లాలోని ముగ్గురు మంత్రులు కలగజేసుకొని ఇల్లందు ప్రాంత రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికి పాలకులు విడచెవిన పెట్టారని వారు ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఏజెన్సీ భూములు కోల్పోయారని, ఈ భూములు కోల్పోయిన రైతులను ప్రథమ లబ్ధిదారులుగా గుర్తించాలని వారు కోరారు. ప్రాజెక్ట్ మొదటి దశలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల పరిధిలోని 26 మండలాలకు నీరు అందిస్తామని చెప్పి మలిదశలో మిగతా ప్రాంతాలకు విస్తరింప చేస్తామని ప్రకటించి ప్రాజెక్టు పనులను టెండర్ పిలిచారని, అందులో 16 మండలాలు ఏజెన్సీ ప్రాంతంలోని ఇవి అయినప్పటికీ మైదాన ప్రాంత 10 మండలాలు ఆయకట్టులో సగం కూడా ఉండదని అన్నారు. ప్రాజెక్టు కింద పేర్కొన్న ఆయకట్టులో మూడింటికి రెండు వంతులు పాత ఆయకట్టు స్థిరీకరణకు కేటాయించారని, ఆ సమయంలో రైతులు అభ్యంతరాలు చేసిన పాలకులు పట్టించుకోలేదని ఆరోపించారు.

# తాలిపేరు ప్రాజెక్టును సందర్శించిన ఆర్డీవో

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉధృతి అంతకంతకు పెరుగుతుంది. భద్రాచలం ఆర్డిఓ దామోదర్ రావు శుక్రవారం తాలిపేరు ప్రాజెక్టును సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు. తాలిపేరు ప్రాజెక్టుకు నూతనంగా అమర్చిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. వరద ఉధృతి గురించి, గేట్ల పనితీరు గురించి ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిసి కెమెరాల కంట్రోల్ రూమును పరిశీలించి కంప్యూటర్ ద్వారా గేట్ల ఆపరేటింగ్ సిస్టమ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, డిఈ తిరుపతి, జెఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# శోభన్ బాబును పరామర్శించిన మడత

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఇల్లందు ఆంధ్రజ్యోతి దినపత్రిక రూరల్ రిపోర్టర్ సువర్ణపాక శోభన్ బాబును ఆయన స్వగ్రామమైన ముకుందాపురంలో ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. త్వరలోనే కోలుకుంటావని ధైర్యం చెప్పి, ప్రజల సమస్యలపై తన కలానికి పదును పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్ వెంట సీనియర్ పాత్రికేయులు సాక్షి నాగేశ్వరరావు, మన తెలంగాణ రిపోర్టర్ చీకటి కుమార్, బాణాల శ్రీను, జేమ్స్, విక్కీ, పాలడుగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**–హాస్టల్ వార్డెన్‌లు స్థానికంగా ఉండాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్**

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ మాట్లాడుతూ రాష్ట్రంలొ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 220 రోజులు గడుస్తున్నా నేటి వరకు విద్యాశాఖ కు మంత్రిని కేటాయించకపోవడం బాధాకర విషయమన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల ల్లో వార్డెన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదని తెలిపారు. పట్టణ ప్రాంతాలనుంచి విధులకు వస్తున్నారని, సమయపాలన పాటించడం లేదని పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్ల శాఖ ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమన్నారు. సంక్షేమ హాస్టల్ సమస్యలకు నిలయంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో శాశ్వత వార్డెన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని




కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, సాయి తేజ,రామ్ చరణ్, తేజ, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఐకెపి వివో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – గ్రేడింగ్‌తో ఐకెపి వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ వీవోఏ సంఘం మండలద్యక్షుడు దొడ్డి రాము,ఉపాద్యక్షులు తాళ్ళపల్లి వెంకట నారాయణ ఆధ్వర్యంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేడింగ్ తో సంబంధం లేకుండా కనీస వేతనం రూ 26 వేలు సెర్ప్ నుంచి ఇవ్వాలని అలాగే, జీవో నెంబరు 58ని సవరించి రూ 10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అలాగే, ఒకే రకమైన యూనిఫామ్ ను ప్రభుత్వం అందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రభుత్వ హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వివోఎ సంఘం మండల కార్యధర్శి వనపర్తి జయ శ్రీ, పాయంనాగేశ్వరావు, వగలబోయిన కళ్యాణ్, బొమ్మెర రామ నరసయ్య, రమణ, రాజశేఖర్, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ గొల్లగూడెంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

– ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలి

– వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – మున్సిపాలిటి పరిధిలోని మేరకు 16వ వార్డు న్యూ గొల్లగూడెం నందు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేయాలని వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి తెలిపారు. ఈ మేరకు శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ సూచనల మేరకు న్యూ గొల్లగూడెంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మొత్తం దోమల మందును కాలువలలో స్ప్రే చేయించారు. వార్డులో ప్రతిఒక్కరూ కూడా వాడిపడేసిన కొబ్బరి బొండాలు కూలర్లలో, నీటిని నిల్వ చేయకుండా ఉండాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన డెంగ్యూ మలేరియా చికెన్ గునియా లాంటి ప్రమాదకర వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చునని ఆమె తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వీరభద్రచారి, మున్సిపల్ జవాన్ లక్ష్మణ్, వార్డు పెద్దలు నాగరాజు, వార్డు వర్కర్లు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మోరంపూడి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతి ఆశ్రమంలో అన్నదానం

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని ఎన్‌కె.నగర్ వాస్తవ్యులు



మోరంపూడి సునీల్ కుమార్ తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెలా 19 వ తేదీన జ్యోతి ఆశ్రమంలో అన్నదానం పండ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జ్యోతి ఆశ్రమంలో అన్నదానం, పండ్లు పంపిణి చేశారు. ముందుగా




స్వర్గీయ రామ సత్యనారాయణకి నివాళులు అర్పించి వృద్ధులకు అన్నదానం చేయటం జరిగింది. గత నెల 19 తేదీన సునీల్ కుమార్ తండ్రి మోరంపూడి రామ సత్యనారాయణ పరమపదించారు. ఆయన జ్ఞాపకార్థం ఇకపై ప్రతి నెల 19వ తేదీన ఆశ్రమంలో అన్నదానం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు, సభ్యులు ధర్మారావు, కామేశ్వరరావు, తోట సమ్మయ్య, సోందుబాబు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – తుఫాను కారణంగా కుండపోత వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణహాని కలగకుండా సురక్షితంగా ఉండాలని జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రజలకు సూచించారు. ఈ క్రమంలోనే తుఫాను తగ్గేవరకు చెరువుల వద్దకు కుంటల వద్దకు వెళ్లవద్దని ఆయన సూచించారు. వరదలు ఉధృతంగా ప్రవహించే రహదారులలో వెళ్లి ప్రమాదాలు గురి కావద్దని ఈ దిశలోనే ఇళ్లల్లో ఉన్న చిన్నపిల్లలను నీళ్లు ప్రవహించే చోటకి వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. ప్రాణాలు కంటే ఏమి ఎక్కువ కాదని తుఫాను పూర్తిగా తగ్గేవరకు ప్రజల ప్రవర్తనంగా ఉండాలని కోరారు.

# గ్రూప్-2 పరీక్ష వాయిదా పట్ల హర్షం వ్యక్తం

**– మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా**

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్ – 2 పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ కు వాయిదా వెయ్యడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు, ఆగస్టు 7, 8వ తేదీలల్లో జరగవలసిన ఈ పరీక్షకు నిరుద్యోగ అభ్యర్థులు ప్రిపేర్ అయ్యే సమయం తక్కువగా ఉండటంతో శుక్రవారం ఉద్యోగ సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం అయినందున ఈ పరీక్షను డిసెంబర్ కు వాయిదా వెయ్యడం జరిగిందని, గ్రూప్ –2 లో 783 ఉద్యోగాలకు గాను 5.51 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. అదే విధంగా పోస్టుల సంఖ్యను పెంచి నిరుద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# కొల్లి పౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపిపిఎస్ పాఠశాలలో పుస్తకాల పంపిణి

లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – గుగులోత్ రూప్లా అధ్యక్షతన దాతలు బలుసు బుల్లి రాజు సౌజన్య దంపతులు హైదరాబాద్ వారి ఆర్థిక సాయంతో గుగులోత్ రూప్లా అధ్యక్షతన దాతలు బలుసు బుల్లి రాజు సౌజన్య దంపతులు హైదరాబాద్ వారి ఆర్థిక సాయంతో కొల్లి పౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఉయ్యాలబాడవ ఎంపిపిఎస్ నందు పుస్తకాల పంపిణి చేశారు. శుక్రవారం కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పన చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి మండలం తహసిల్దార్ కెఆర్‌కెవి.ప్రసాద్ ముఖ్యఅతిధులుగా పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిల్, ఎరేజర్, చెక్మార్, నోట్ బుక్‌కవర్స్ పంపిణీ చేశారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వారికి పాఠశాలకు కావలసిన సౌకర్యాల గురించి వినతి పత్రాన్ని అందచేశారు. వారు పిల్లల ప్రగతిని తెలుగు పాఠ్యపుస్తకం, ఇంగ్లీష్ పాఠ్య పుస్తకంలో పాఠాలను చదివించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వారు స్పందిస్తూ అతి త్వరలోనే పాఠశాలకు కావలసిన వసతులు ఏర్పాటుకు కార్యచరణ చేస్తామని తెలియజేశారు. ఇందుకు పౌండేషన్ వారికి పాఠశాల విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, జెఎల్‌ఎం.బాలాజీ, భూక్య కిషన్, కుంజా రాంబాబు, అజ్మీరా మోహన్, గొగ్గేలా సుధీర్, ప్రవీణ్, అంగన్వాడి టీచర్ సుమతి, వంశీ, జోగారావు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

